అడల్ట్స్‌కు ఓన్లీ కథ!

A

మధ్యాహ్నం రెండు గంటలు కావస్తోంది.

సన్నటి చిరుజల్లులు ఉక్కపోత వాతావరణాన్ని ఆహ్లాదంగా మారుస్తున్నాయి.


చెన్నై సెంట్రల్ స్టేషన్..

ఆరవ నెంబర్ ప్లాట్‌ఫాంలో..

చుట్టూ ఎందరో ఉన్నా, తామిద్దరే ఉన్నంతగా కబుర్లలో మునిగిపోయారు.

# రాకోయీ! అనుకోని అతిథీ!

డా. శాంతి



ఆ కబుర్లె వర్నీ డిస్టర్బ్ చెయ్యవు. ఎందుకంటే వాళ్లు కళ్ళతోనూ మనసులతోనూ మాత్రమే భావాలు పంచుకుంటున్నారు. మనసు 'మాటై' పెదవుల్లోకొస్తే..కళ్లలో కమ్ముకుంటున్న మేఘాలు ద్రవీభవించవచ్చు.

'తిరుపతి వెళ్లు సప్తగిరి ఎక్స్‌ప్రెస్ మరికొద్ది సేపట్లో బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నది'' ఎనౌన్స్‌మెంట్ విని ఈ లోకంలోకి వచ్చారు ఇద్దరూ. ఆమె ట్రెయిన్ ఎక్కి ముందే రిజర్వ్ చేసుకున్న, తన విండో సీట్‌లో కూర్చుంది.

సరిగ్గా రెండయిందో లేదో... ఇండియన్ పంక్చువాలిటీని పక్కన పెట్టి, గార్డ్ విజిల్ వెయ్యటం..మరు నిమిషంలో ట్రెయిన్ బయలుదేరింది. వేగం పుంజుకుంటున్న క్షణంలో తను జేబులో నించీ ఓ కవరు తీసి ఆమెకు అందించాడు.

''నీరూ! జాగ్రత్త! తిరుపతి చేరగానే ఫోన్ చెయ్!''

''అలాగే!'' అనాలనుకున్న నీరజ పలుకులు పెదవి దాటలేదు. ట్రెయిన్ ప్రక్కనే ప్లాట్‌ఫారంపై నడుస్తున్న అతని కొనవ్రేళ్ల స్పర్శను వేగం పుంజుకున్న రైలు దూరం చేసింది.

''బై! సిరీ!'' ఆమె కంఠం జీర బోయింది.

శ్రీకాంత్ చెన్నైలో ఓ ప్రయివేట్ కంపెనీలో కంప్యూటర్ ఇంజనీరు. నీరజ యస్.వి. యూనివర్శిటీలో హోంసైన్స్ రీసెర్చ్ స్కాలర్. పరస్పరం తెలియని ఆ ఇద్దరూ పెళ్లితో ఒకరికొకరై పదిహేను రోజులు అయింది. రిసెప్షన్, వ్రతాలు, తిరుమల శ్రీవారి కళ్యాణం వంటి రొటీన్ కార్యక్రమాలతో పదిహేను రోజుల సెలవులో వారం కరిగిపోయింది.

శ్రీకాంత్ కంటే మరో వారం రోజులు అదనంగా సెలవు దొరకటంతో ఆ కొత్త జంటకి ఓ వారం రోజులు అదనంగా సెలవు నెరపే అవకాశం దొరికింది. అతనెలాగూ డ్యూటీలో జాయినయ్యాడు గనక 'హనీమూన్' ఆశలు పక్కన పెట్టి... ఇల్లే ఊటీగా, బెడ్ రూమే 'బృందావనం'గా ఓ కొత్త అపార్ట్‌మెంట్‌లో సరికొత్త కాపురం ప్రతి రేయీ తొలిరేయిగా ఆనందంగా గడిపారు.

ఏడు రోజులు ఏడు క్షణాల్లా కరిగిపోయాయి. ఈరోజు విడిపోతే... పునస్సమాగమం మళ్లీ అయిదు రోజులకే! అంటే... వారానికి రెండు రోజులే వాళ్లకి కలిసుండే వీలుంటుంది.

• అయిదు రోజులు వగపు...విరహం!

రెండు రోజులు వలపుల విహారం!

కనీసం మరో అయిదారు నెలల వరకూ అలాగే వుంటుంది వాళ్ల దినచర్య. అదింకా దినచర్యగా మారలేదు గనుకే... ఈ మౌన రాగాలూ... విరహగీతాలూ!

ట్రెయిన్ అరక్కోణం స్టేషన్‌లో ఆగింది. అప్పటికి- అనివార్యపు

వాస్తవాన్ని చిటికెడు జీర్ణించుకు న్న నీరజ కాస్త తేరుకుంది. 'యూనివర్సిటీ వర్క్‌లో పడితే... అయిదు ఠ జులెంతలో గడిచిపోతాయి?!'' రాత్రి రెండు 'శ్రమ'ల మధ్య విరామంలో కాంత్ అన్న ఓదార్పు మాటలు గుర్తు చేసుకుని తెప్పరిల్లింది.

సరిగ్గా అప్పుడు...

శ్రీకాంత్ ఇచ్చిన కవరు చే లో నలుగుతూ...

అతని ప్రేమపూర్వక స్పర్శ లా మధురంగా పలకరించింది. తెరవబోయింది. అప్పుడే చూసిందామె, కవరు ంద- 'ఓపెన్ ఎట్ టెన్ పి.ఎం.' అని రాసి వుంది.

ముత్యాలు పేర్చినట్లున్న అక్షరాల్ని మృదువుగా స్పృశించింది. అదే మన వివాహ వ్యవస్థలోని ప్రత్యేకత. పెళ్లి చూపులనాటి తొలి పరిచయం మూడుముళ్ల బంధంతో మధురానుబంధం మారి మనసుల నాక్రమించుకుంటుంది. జీవనసారథమై.. 'నువ్వు, నేను' అనే రెండు ఏకవచనాల్ని.. 'మనం' అంటూ బహువచనం చేస్తుంది.



'తెరవాలా? వద్దా?' తటపటాయించింది.

'రాత్రి పది గంటల వరకు నా మనసుని నేను పలకరించకుండా ఉండగలనా?' సంద్గిగంలో కొట్టుమిట్టాడింది

'అసలెందుకుండాలి?!' అనుకుంటూ కవరు తెరిచింది.

''నా హృది జలధిలో వికసించిన నీరూ!

కాలం ఇంత వేగంగా ప్రవహించ గలదని... నా జీవితంలోకి నువ్వు చ్చాకే మొదటిసారిగా అనుభవం లోకి వస్తోంది. ఈ వారం రోజులూ... ఆఫీస్ నుంచి వచ్చి 'బజర్' నొక్కగానే తలుపు తీశావ్! కమ్మని కాఫీ ఇచ్చావ్! తియ్యని కబుర్లు చెప్పావ్! పెదవుల రాగంతో తనువుల తాళంతో ప్రేమగీతిక నేపథ్య సంగీతం అందించావ్. పాలలో తేనెలా కలిసి కరిగి అయి పోయావ్!

మళ్లీ నువ్వొచ్చేవరకూ... ఊహలంతా నువ్వే నిండి, వాస్తవానికి అందకుండా పూరిస్తావ్!

'కలలు' తెలియని మనసు వాటి మాధుర్యం రుచి చూపా

నిద్రరాని కళ్లని కలల కవ్వింత లతో నింపుతావు!

'మళ్లీ అయిదు రోజుల్లో వస్తావన్న' ఆశే శ్వాసగా..గంటల్ని క్షణాల్లోకి మార్చుకుని.. 'కౌంట్‌డౌన్' చేసుకుంటూ..నేను నీ ఊహల్లోకి వచ్చి..కవ్విస్తాను. రెచ్చగొడతాను నీకు ఎంతో యిష్టమైన నా పెదవులకు..నాకెంతో మధురమైన నీ పెదవులందిస్తావు. అరమోడ్పులైన నీ కనురెప్పలు విచ్చుకుంటాయి.

నీ కౌగిలిలో నలిగిపోతున్న తలగడ నిన్ను వెక్కిరిస్తుంది.

ఇలాంటి... ఇంకెన్నో మాటలన్నీ కథల్లో చదివినప్పుడు అర్థంకాని ఫీలింగ్సన్నీ... ఇప్పుడు మనసు తోటలో మొగ్గతొడిగి నా కలంలో అక్షర కుసుమాలై వికసిస్తున్నాయి.

ఈ వారం రోజులూ 'మనమిద్దరం' అన్న వాస్తవం ఇప్పుడు నువ్వెళుతోంటే తెలుస్తోంది. నాలో సగం వేరైపోతున్న బాధ! నాలుగేళ్లుగా ఉద్యోగం చేస్తూ ఒంటరిగా ఉన్నా... ఏనాడూ నన్ను పట్టించుకోని 'ఒంటరితనం'- ఇప్పుడు అయిదు రోజులు..అంటే నూటిరవై గంటలు..ఏడు వేలా రెండొందల నిమిషాలు' అంటూ నన్ను 'టీజ్' చేస్తోంది.

త్వరగా వచ్చెయ్యవూ?!

వెన్నెల చీర చుట్టుకొని..వెన్నెలలాంటి మల్లెలు సిగలో తురుముకొని..గదిలో చంద్రబింబమై ఒదిగిపోవూ? మదిలో స్వాతి జల్లులు కురిసిపోవూ?!

ఫరెవర్ యువర్స్,

నీ-సిరి

ఉత్తరం మూడోసారి చదవటం పూర్తి చేసింది నీరజ. ఆమె కళ్లలో హర్ష మేఘాలు చిరుజల్లులు వర్షించి కనురెప్పల వెంట్రుకలపై ఇంద్రధనువుల్ని వెదజల్లాయి అతని మధుర ప్రేమపట్ల. దాన్నింత హృద్యంగా వ్యక్తీకరించటం పట్ల నీరజ మది ఆనందార్ణవమే అయింది.

ఇరవయ్యేడేళ్ల మగాడు. అటూ ఇటూగా ఆరడుగుల అందగాడు. ఇంత బేలగా...

ట్రెయిన్ తిరుత్తణిలో ఆగింది.

దిగి, వెంటనే చెన్నై వెళ్లి తన చెలికాడి యెదలో ఒదిగి పోవాలనీ..అతడ్ని తన ఒడిలో లాలించాలనీ తహ తహ! ఆరాటం! ఆత్రుత!

రైలు కూసింది, బయలుదేరబోతోన్న సూచనగా.

ఆ కూత 'నో మోర్ లీవ్స్..ఎక్సెప్ట్ వీకెండ్స్!' అంటూ తన ప్రొఫెసర్ మేడం బెత్తం పుచ్చుకుని గర్జిస్తున్నట్లుంది.

రైలు కదిలింది.

'పిచ్చిసిరీ! ఎందుకంత దిగులు? శుక్రవారం రాత్రికి వచ్చెయ్యనూ?!' అనుకుంటూ శ్రీవారి మనసుని అక్షర రూపంలో అద్దుకున్న...ఆ స్పర్శని నిలువెల్లా పులుముకున్న 'తొలి ప్రేమలేఖ'ని పెదవులతో స్పృశించింది!

★ ★ ★

నాలుగు లక్షలా ముప్పయి రెండు వేల సెకన్ల తరువాత...

శుక్రవారం వచ్చింది.

## నా స్థానం నాదే!

'నటనలో ఐశ్వర్యారాయ్‌తో పోటీనుంచి నువ్వు తప్పుకున్నట్టేనా?' అంటే 'మేమెప్పుడూ ఒకరికొకరం పోటీ కాదు. ఆమెకి రావాల్సిన అవకాశాలు ఆమెకొస్తున్నాయి. నాకు రావాల్సిన ఛాన్స్‌లు నాకూ వస్తున్నాయి. 'హమ్ కిసీ సే కమ్ నహీ'లో ఐశ్వర్యారాయ్ కంటే 'ఆంఖే'లో నా పాత్రకే ఎక్కువ పేరొచ్చింది. సినీ జగత్తులో ఆమె స్థానం ఆమెదే నా స్థానం ఎప్పటికీ నాదే. ఇలాంటి అర్థం లేని పోటీలతో బెస్ట్ ఫ్రెండ్స్ మధ్య చిచ్చురేపొద్దు' అంటోంది సుస్మితా.

-కవిత

ఆరొందల సెకన్ల ఆలస్యంగా ప్తగిరీ వచ్చింది.

అమని పున్నమిలా నీరజ వ ంది.

సెంట్రల్ స్టేషన్ బయటకొ స్కూటర్ స్టార్ట్ చేస్తూండగా, ''అంటే... హెల్మెట్ వాడటం లేదన్నమాట ' నీరజ స్వరంలో ప్రేమ మిళితమైన అధికార పూర్వక మందలింపు.

''సత్యభామా! చిరుకోపం నీ ముఖంలో చిందులాడే అందాలు మిస్ కాకూడదనే..'' చిలిపిగా చూసి, కన్నుగీటాడు శ్రీకాంత్.

''అంతేనా!? లేక..నన్ను ట్రెయినెక్కించి, దాన్ని అట్టకెక్కించావా? ఇక ముందెప్పుడైనా హెల్మెట్ లేకుం స్కూటర్ డ్రైవ్ చేస్తానంటే ఒప్పుకోను. అత్త య్యకీ మామయ్యకీ చెప్పేస్తాను. కే!'' అంది నీరజ. భర్త ముప్పుట పడే చిరుకో పపు తెర తొలగించకుండా!

''యు వాంట్ ఓ.కె.?'' వెం గ్గా చిలిపి చూపు విసిరాడు.

''యు మీన్..?''

''ఎస్..కిస్..!''

''ఛీ! సిగ్గులేని పిల్లాడా!'' వ ద్దుగా తిట్టి, ''ఇంటికెళ్లాక ఓ.కె.!'' అంది.

''యు మీన్..?'' అర్థంకాక అడిగాడు శ్రీకాంత్.

''ఓన్లీ కిసెస్!''

''థాంక్యూ స్వీటీ! ఏదన్నా స్టారెంట్‌లో డిన్నర్ చేసి వెళదాం!''

''అక్కర్లేదు సిరీ! మా నాన్న ప్రేమ నీకిష్టమైన 'స్వీటై', మీ అత్తగారి ప్రేమ ఓ అరడజను చ తీలై బాక్స్‌లో ఉంది. నేరుగా ఇంటికి పోనియ్!''

పది నిమిషాల్లో అపార్ట్‌మెంట చేరారిద్దరూ!

లిఫ్ట్‌లో థర్డ్ ఫ్లోర్ చేరేసరికి, రిడార్లో పచార్లు చేస్తూన్న పెద్ద మనిషి ''ఏరా అబ్బాయ్? కుల సేనా? మీ పెళ్లికి, రిసెప్షన్‌కీ కూడా రాలేకపోయాను!'' అం రా భుజం మీద చరిచాడు.

అసలే విరహంతో వేగిపోతు ) శ్రీకాంత్ మనసుకి... ఈ ఆగంతకుడెవరో గుర్తు రాలేదు.

''నేనా! మీ బాబాయిని! ప అమ్మ మేన మామ కొడుకుని. పాతకమూ . గుర్తొ చ్చానా?'' మామూలుగా అయితే..ముఖాన గుండ్రాలు చ ట్టు కుని 'ఫ్లాష్ బ్యాక్‌'కి వెళితే గుర్తొ వాడేమో?! కానీ, ఈరోజు కో అయిదు రోజులుగా నిరీక్షిస్తున్న మనసు..ఈ హఠాత్పరిణామం జడత్వానికి గురై, మూగబోయి ది.

''ఈసారి 'ఎల్టీసీ'కి మద్రాసు , రామేశ్వరం, కన్యాకుమారి చూ ాలని బయల్దేరాం! ఒంగోల్లో ట్రెయిన్ క్కే ముందు మీ అమ్మకి ఫోన్ చేసి , అడ్రసు తీసుకున్నాను. మొత్తా కి గట్టి వాడివేరోయ్! సిటీలో మంచి ఇ కే పట్టావు!''

అతనెవరైనా... అమ్మే స్వయ ంగా అడ్రసిచ్చి మరీ పంపింది గనక ''ఎప్పుడో చిన్నప్పుడు చూశాను గదా బాబాయ్! వెంటనే గుర్తుపట్టలే పో యాను. సారీ..'' గొణిగాడు శ్రీకాంత్.

సదరు బాబాయి చాలా చురుకైనవాడు.

''మా కోడలు పిల్లని పరిచయం చెయ్యవేమిట్రా?'' అన్నాడు దర్జాగా.

ఈ మహానుభావుడెవరో గుర్తురాక తనే బుర్ర గోక్కుంటూంటే పరిచయం చేసే అవకాశమెక్కడ? అయినా, దబాయించి మరీ అడుగుతున్నాడు గనుక పరిచయం చేశాడు నీరజని.

''నమస్తే మామయ్యగారూ!'' అంది నీరజ, నీరసంగా.

''అదృష్టవంతుడివిరా! పిల్ల నీకు ఈడూ జోడూ అతికినట్టు అమిరింది. మంచి చుకుకైందిలా వుంది. చూడమ్మా! ఇప్పుడు వంటలూ గట్రా అని హడావుడి పడొద్దు. నువ్వూ ప్రయాణం చేసినట్టున్నావు. అలసటగా కనిపిస్తున్నావు. మాకు తలో నాలుగు చపాతీలు వత్తు. నాలుగు బంగాళా దుంపలు, రెండు కేరెట్లూ వేసి సింపుల్‌గా కుర్మా చేసెయ్. సర్దుకుందాం. అమ్మాయ్ వసంతా! వెళ్లి వదినక్కాస్త చేయి సాయమందించు. ఉప్పుకాస్త తగ్గించమ్మా. ఏంటోరా అబ్బాయ్ మీ పిన్నికి బీపీ, నాకు బీపీ, షుగరూ. ప్రస్తుతం షుగరు కంట్రోల్లో ఉందనుకో! అవునూ, రేపూ ఎల్లుండీ నీకు సెలవేనటకదా! మీ అమ్మ చెప్పిందిలే. మాకా ఈ అరవ గోల అర్థమై చావదు. సిటీలో చూడాల్సినవన్నీ చూపిస్తే సోమవారం పొద్దుటే రామేశ్వరం వెళతాం'' ముక్తాయింపు పూర్తయింది.

'గోదావరికి వరద నేర్పిందీయనే కాబోలు' అనుకుంటున్న శ్రీకాంత్‌కి ఆయన చివరి మాటలు అశనిపాతంలా ధ్వనించాయి. అయినా, సభ్యత మరువలేక, ''అలాగేలే బాబాయ్!'' అన్నాడు మొహమాటంగా.

★ ★ ★



## మెగా ఛాన్స్

ఫ్యాక్షన్ చిత్రాల హోరులో తెరముందుకొస్తున్న మరో చిత్రం ఇంద్ర. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. గ్లామరస్ తార సోనాలిబెంద్రే చిరంజీవి సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంలో మెగాస్టార్ నటన మునుపటి చిత్రాలకి భిన్నంగా ఉంటుందని అంటున్నారంతా. అటు వ్యాపార ప్రకటనలు, ఇటు భారీ బడ్జెట్, పెద్ద తారల సినిమాల్లో నటిస్తూ తన కెరీర్‌ని పటిష్టం చేసుకుంటోంది సోనాలీ.

సోమవారం ఉదయం అనుకోని అతిథుల్ని రామేశ్వరం రైలూ, అందని ద్రాక్షలా మిగిలిన నీరజని తిరుపతి రైలూ ఎక్కించి నేరుగా ఆఫీసుకెళ్లాడు శ్రీకాంత్. మళ్లీ శుక్రవారం కోసం కౌంట్‌డౌన్ మొదలు!

ఆ తరువాత మరో రెండు వీకెండ్స్ కూడా... తన వేలు విడిచిన మేనత్త కొడుకో, కాలు విరిగిన మేనమామ కూతురో ఇంట్లో దిగటంతో కనీసం రెండు క్షణాలు నీరజతో వలపు ఊసులాడుకునే వీలైనా చిక్కలేదు.

భార్యాభర్తల మధ్య... అందులోనూ పెళ్లయి యాభై రోజులైనా కాని కుర్రజం

టకు ఎన్నెన్నో తియ్యని క ంర్లుంటాయి. మధురాతి మధుర ఘటనలుంటాయి. సహజంగానే... అందులో కొన్నయినా వాళ్లిద్దరికి మాత్రమే వినిపించాల్సినవీ... మరెవరూ వినకూడనివీ ంటాయి. తలుపుకవతలవైపు వేరెవరో ఉన్నారన్న ఫీలింగే మనసుకి పరిమితు ు విధిస్తుంది.

విరహం వైరాగ్యంగా ప ారే పరిస్థితి ఏర్పడితే?

★ ★ ★

మళ్లీ శుక్రవారం వచ్చి ది.

ఇంట్లో... శ్రీకాంత్- ీరజ ఇద్దరే!

నెల తరువాత... మళ్లీ కౌగిలి రేయంత ఎక్సయిటింగ్‌గా ఉన్నాయి ఇద్దరి మనసులూ!

త్వరగా భోజన కార్యక్ మం అయిందనిపించి, తమ బృందావనిలో అడుగుపెట్టారు అచ్చమైన నవదంప ుల్లా... శోభనం జంటలా!

బయట చిరుజల్లు కు ుస్తోంది కాబోలు, చలి నెచ్చెలి కౌగిలి దుప్పటిలో ఒదిగిపొమ్మంటోంది. నీరజన బాహువుల్లో బంధిస్తూ, ''సారీ నీరూ! జీవితంలో విలువైన, అతి మధురమైన మూడు వీకెండ్స్ మిస్సయ్యాం'' అన్నాడు శ్రీకాంత్.

''గడిచిపోయిన దాని ి రించి బాధపడి ప్రయోజనమేముంది? అయినా, అసలు-వడ్డీ కలిపి తీరిస్తేనే కదా బాకీ పూర్తిగా తీరేది'' అంటూ అతని గుండెల్లో గువ్వలా ఒదిగిపోయింది ీరజ.

పెదవులూ పెదవులూ పెనవేసుకుంటున్న క్షణంలో...

తమకం ఉప్పెనవుతున్న క్షణంలో...

కాలింగ్ బజర్ మ్రోగిం ి.

చెలియలికట్టని తాకాల ి ఉవ్వెత్తున ఎగసిన తరంగం... అక్కడే విరిగిపడింది.

తలుపు తీశాడు శ్రీకా ంత్.

ఎదురుగా మేనమామ.

''ఏం బాబూ బాగున్నా రా? ఆదివారం రాత్రి మూడు గంటల ఫ్లయిట్‌కి అమెరికా బయలుదేరుతున ్నను. రేపు కొంత షాపింగ్, చిన్న పనులూ... నీకు తెలుసుగా తాతనై మూడేళ్లు అయింది. మనవడిని చూడడం ఇప్పటికి కుదిరింది'' అంటూ ఆయన, వెనుకే ప రో నలుగురు సభ్యుల సెండాఫ్ బృందం బిలబిలమంటూ లోపలకొచ్చారు.

శ్రీకాంత్, నీరజ వాళ్ల తోపాటే హాల్లో చతికిలబడ్డారు. టైం పది గంటలు కావస్తోంది. హాల్లో పరుచుకున్న స్తబ్ధతని తరిమేస్తూ... మళ్లీ కాలింగ్ బెల్ మ్రోగింది.

తలుపు తీసిన నీరజ- ''రండి మామయ్యా, రండి అత్తయ్యా'' అంటూ సాదరంగా ఆహ్వానించింది.

అందరూ కబుర్లలో మ నిగిపోయారు. నీరజ కిచెన్‌లో ఉంది. అత్తగారితో కబుర్లు చెబుతూ స్టౌ వెలిగి ంచింది.

''నాన్నా సిరీ! నా బ్యాగ్ ో సార్బి ట్రేట్ టాబ్లెట్స్ ఉన్నాయి, ఒక టాబ్లెట్ ఇవ్వమ్మా'' అన్నారు మూ ర్తిగారు. ఆడపిల్లల్ని 'ఏరా' అనీ, మగపిల్లల్ని 'ఏమ్మా' అనీ పిలవటం ఆ యన అలవాటు.

టాబ్లెట్ యిస్తూ ''స్మో కింగ్ మానండి డాడీ'' అన్నాడు శ్రీకాంత్.

''ముందు వేడిగా హార్లి క్స్ తాగండి మామయ్యా!'' అంటూ ' ఇంకోసారి సిగరెట్లు మానకపోతే మీతో నే ను మాట్లాడను'' ఆప్యాయత నిండిన అధికారంతో అంది నీరజ. ''బావా సిగరెట్లు మానమని మా చెల్లెలు ఎంత చెప్పినా వినలేదు, కోడలి మాటన్నా విని... తోనో మనవరాలితోనో ఆడుకోవాలని లేదూ?''

''మనవడంటే గుర్తొచ్చింది. మొత్తానికి గ్రీన్ కార్డ్ కోడలూ, అమెరికా ... వడూ. అదృష్టవంతుడివి బావా! మావాడు చూడు, అమెరికా అంటే స... అంటాడు'' ఛాతీ నిమురుకుంటూ అన్నారు మూర్తిగారు.

''మామయ్యా! నొప్పెలా వుంది?'' అడిగింది నీరజ ఆత్రుతగా.

''తగ్గలేదురా! నాన్నా సిరీ! నాకేదో భయంగా వుంది. ఏదన్నా హాస్పిటల్‌కి'' అంటూండగానే రెండు నిమిషాల్లో బయలు దేరాడు శ్రీకాంత్.

''వాడసలే మెతక మాలోకం. దేనికీ తట్టుకోలేడు. డీలాపడిపోతాడు. ... రారా!'' అంటూ నీరజనీ బయలుదేరదీశారు మూర్తి.

టాక్సీలో ఎక్కుతూ- ''ఏ హాస్పిటల్‌కి వెళదాం డాడీ?'' అడిగాడు శ్రీకాంత్.

''తాజ్ రెసిడెన్సీకి పోనీబాబూ!'' అన్నారు మూర్తిగారు డ్రైవర్‌తో.

★ ★ ★

*369* డీలక్స్ సూట్.

'ఫస్ట్‌నైట్' అలంకరణతో బెడ్ పూలరథంలా వుంది.

నీరజ, శ్రీకాంత్ మూర్తిగారి వింత ప్రవర్తనకి విస్తుపోయి చూస్తున్నారు. ఆయన గొంతు సవరించుకుని చెప్పసాగారు.

''కిడ్స్! మీ వీకెండ్ కాపురంలో గత మూడు వారాలూ గడిచిన తీరూ, ఈ వారం గడవబోయే తీరూ మీ అమ్మ ద్వారా తెలిసింది సిరీ! అమ్మా! మానవసంబంధాల్ని నేను గౌరవిస్తాను, ప్రేమిస్తాను. కానీ, ఇప్పటి మీ దశనీ, స్థితినీ దాటి వచ్చిన వాడిగా మీ ఫీలింగ్స్‌నీ, కోరికల్నీ అర్థం చేసుకోగలను. వైవాహిక జీవితంలో అత్యంత మధురమైన సమయమిది. ఆ మాధుర్యం మీరెందుకు మిస్ కావాలి? అందుకే, మేమిద్దరం ఆలోచించుకుని ఇలా ప్లాన్ చేశాం. ఈ సూట్ మూడు రోజులకి బుక్ చేశాను. ఇప్పుడు నేను ఒంగోలు వెళతాను. ఆదివారం రాత్రికి అందరం మీ ఇంటికి చేరుదాం. మీ మేనమామకి ఎయిర్‌పోర్ట్ దగ్గర టాటా చెబుదాం! అప్పటి వరకూ మీ అమ్మ వాళ్లన్నయ్యా బృందాన్ని సాదరంగా చూసుకుంటుంది. సో... హావ్ ఏ ట్రిపుల్ ఆఫ్ స్వీట్ నైట్స్'' అంటూ బయలుదేరారు మూర్తిగారు.

సూట్ డోర్ మీద... 'డోన్ట్ డిస్టర్బ్' అన్న అక్షరాలు కారిడార్ లైట్ల వెలుగులో మెరుస్తున్నాయి.

హలో!

ఎవరూ ఇటు రాకండి!

ఇక్కడ-

రెండు మనసులొక్కటిగా

ప్రేమసాగరాన్ని మధిస్తున్నాయి

వసంతాన్ని పుష్పించనివ్వండి.

రాకండిటు!

ఇక్కడ-

రెండు తనువులొక్కటిగా

తాదాత్మ్యత నన్వేషిస్తున్నాయి

అనుభూతిని వికసించనివ్వండి


పెదవుల రాగాలూ...

ప్రేమ పరాగాలూ...

కురిసి... మురిసేవేళ

యిటు...

రాకోయీ! అనుకోని అతిథీ!



# A డ్యుకేషన్

యు.బి. (నకరికల్లు)

**నేను ఏ స్త్రీతోనూ కలవలేదు. కేవలం స్వయంతృప్తితో తృప్తిచెందుతున్నాను. అయితే ఇలా ఎక్కువగా వీర్యం పోవడం వల్ల శరీరానికి నష్టం కలుగుతుందా? నన్నగా అయిపోతాను అని ఫ్రెండ్స్ నన్ను భయపెడుతున్నారు.**

★ యుక్తవయసులో వుండేవారికి ఇలాంటివి మామూలే. హ.ప్ర. వలన ఇలా వీర్యం పోవడంవల్ల మీకేమీ నష్టం లేదు. సన్నగా అయిపోతారు అనుకోవడం కేవలం భయం మాత్రమే. దీని గురించి అనవసరంగా కంగారుపడకండి.

వై.వి. (హైదరాబాదు)

**నా వయసు 18 సంవత్సరాలు. నాకు మగవాళ్లని చూస్తే సెక్స్ కోరికలు కలుగుతాయి. ఒకసారి నా ఫ్రెండ్‌తో ఈ సంగతి చెప్తే అతను కూడా సరే అన్నాడు. ఇద్దరికీ ఇప్పుడు బాగానే వుంది. మనం పెళ్లి చేసుకోకుండా ఇలాగే వుండిపోదాం అంటున్నాడు. ఇలా హోమో సెక్స్ వలన ఎయిడ్స్ వస్తుందా?**

★ హోమోసెక్స్‌లో ఎయిడ్స్ వస్తుందా అంటే- ఎయిడ్స్ రావడానికి ఏ సెక్స్ అయినా రావచ్చు. దానికి కావల్సిందల్లా పాల్గొన్న లైంగిక భాగస్వాముల్లో ఒకరికి వుంటే చాలు. ఇంకొకరికి వచ్చేస్తుంది. కాబట్టి మీ ఫ్రెండ్‌కి గనక ఎయిడ్స్ వుంటే మీకూ వస్తుంది. అయినా ఇలాంటి సంబంధాలు అంత ఆరోగ్యకరమైనవి కావని గ్రహిస్తే మంచిది.

ఎస్. (తణుకు)

జి.ఆర్. (ఎర్రగుంటపల్లి)

**చాలాకాలంగా తలలో చుండ్రు వస్తోంది. జుట్టు రాలటం, తెల్లని పొట్టు రాలడం జరుగుతోంది. రకరకాల మందులు వాడేను. ఫలితం కనబడలేదు. దయచేసి తగిన సలహా ఇవ్వండి.**

★ ఇలా తెల్లటి పొట్టు రాలటం ఓ రకమైన శరీర తత్వం వున్న వాళ్లలో ఎక్కువగా కనిపిస్తుంది. దానికి తోడు స్ట్రైన్, పొల్యూషన్ లాంటివి ఎక్కువగా వున్నవాళ్లలో కూడా ఇది కనిపిస్తుంది. దీనికి మీరు చేయవలసిందల్లా ప్రతి రెండు మూడు రోజులకొకసారి తలస్నానం మెడికేటెడ్ షాంపూతో చేయండి. తర్వాత ప్రతిరోజూ క్లోట్రిమేజోల్ లోషన్ చుక్కలు తలలో చిలకరించండి. తప్పక ఉపయోగం వుంటుంది.

డి. (హైదరాబాదు)

**అంగాన్ని నోట్లో పెట్టుకోవడం వల్ల ఏమైనా ప్రమాదమా? రోగాలు వస్తాయా? ప్రెగ్నెన్సీ వస్తుందా?**

★ ఇలా చేయడాన్ని వైద్యపరిభాషలో 'ఫెల్లాటియో' అంటారు. ఇలా చేయడం వల్ల గర్భం రాదు. కానీ మీరన్నట్టు ఆ వ్యక్తికి ఏవయినా రోగాలుంటే మీకూ వచ్చే అవకాశాలు వుంటాయి. కాబట్టి జాగ్రత్తగా వుండడం మంచిది.

ఎస్.ఆర్.ఆర్. (ముంబాయి)

**నా వయసు 23 సంవత్సరాలు. నాకు యూరిన్ సమయంలో మంటగా వుంటుంది. నొప్పిగా కూడా వుంది. వి.డి.ఆర్.ఎల్.టెస్టు చేయిస్తే ఫాస్ఫేట్ ప్రెజెంట్ అని వుంది. అందుకే మంట వస్తోందని చెప్పి మందులు రాశారు డాక్టరు. కానీ తగ్గలేదు. ఈ సమస్య నేనొక ఆంటీతో కలిసిన తర్వాత మొదలయింది. నాకు ఎయిడ్స్‌గానీ వస్తుందా?**

★ మీరు ఒకసారి యూరిన్ సి/ఎస్, మరియు ప్రోస్టేటిక్ సెక్రిటిన్ సి/ఎస్ చేయించుకోండి. ముంబాయిలో సెంట్రల్ స్టేషన్ ప్రక్కనే వున్న బి.వై.ఎల్.నాయర్ హాస్పిటల్‌లోగానీ, ఎస్టీడీ విభాగంలో డాక్టర్లనిగానీ కలవండి. తగిన వైద్యం చేస్తారు. అంతవరకూ రోజుకి రెండు చొప్పున డాక్సీ సైక్లిన్ టాబ్లెట్లు వేసుకోండి. కొంత వరకూ ఉపశమనం వుంటుంది.

ఆర్.కె. (విశాఖపట్నం)

**నాకు, నా భార్యకు ఫ్రీ సెక్స్ అంటే చాలా ఇష్టం. మాకు ఎలాంటి అసూయా, అనుమానాలు లేవు. మేము వారానికి ఒకసారయినా వేరే వాళ్లతో డేటింగ్ చేస్తాము. ఇలా చేయడం వల్ల మున్ముందు ఏమైనా సమస్యలు వస్తాయా?**

★ మీ ఇద్దరి విశాల లైంగిక భావాలకు జోహార్లు. కానీ ఈ అలవాటు ప్రశాంత సామాజిక జీవనానికి పెద్ద అడ్డంకి. ఆమోదయోగ్యం కాదు. మీ వ్యక్తిగత జీవితం మీ ఇష్టం. కానీ ఒక డాక్టరుగా నేను చెప్పేది ఏమిటంటే- ఒకరికి మించి లైంగిక భాగస్వాములుంటే రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువ కనుక మీరే ఆలోచించుకోండి.

ఆర్. (ఆదిలాబాదు)

**నా అంగం ఎడమ వైపుకి వంకరగా వుంటుంది. నాకు పెళ్లి జరిగి నెలయింది. నేను బాగానే సెక్స్‌లో పాల్గొంటున్నాను. అయితే అంగం ఇలా వుండడం వల్ల సంతానం కలగడానికి ఏమైనా ఇబ్బంది వుంటుందా?**

★ అంగం వంకరగా వున్నా కూడా మీరు సెక్స్ బాగానే చేస్తున్నారు అంటే, మీరు ఆ సమస్య గురించి అసలు పట్టించుకోనవసరం లేదు. పిల్లలు పుట్టడానికి, వంకరకు సంబంధం లేదు. ఒకవేళ సంతానం కలగడంలో ఏమైనా అనుమానాలుంటే వెంటనే వీర్య పరీక్ష చేయించుకోండి. మీ వీర్యంలో వీర్యకణాలు, వాటి కదలికపై మీకు పిల్లలు పుట్టేది లేనిది ఆధారపడి వుంటుంది.

ఎం. (ఆదిలాబాద్)

**నేను ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తున్నాను. ఇలా చేయడం వలన నాకు జీవితంలో ఏమైనా సమస్యలు వస్తాయా?**

★ మీకు నా శుభాభినందనలు. మీరు చేస్తున్నది చాలా మంచిపని. ఆ దేవుడు మీకు తప్పక మేలు చేస్తాడు.

రక్తదానం చేయడం వలన ఏ ఇబ్బందులు రావు. రక్తం తీసుకునేటప్పుడు, అక్కడి వారు దాతలను పరీక్షించి, అర్హులైన వారి నుండి రక్తం స్వీకరిస్తారు. మీరు ధైర్యంగా రక్తదానం చేయవచ్చు. అలాగే మీరు మీతోటి మిత్రులకు, మీరు వుంటున్న వీధిలోని వారికి హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కలగ చేయండి. తర్వాత ఈ మహమ్మారి నుండి కొంతమందిని రక్షించిన వారవుతారు.

ఎం.ఆర్. (హైదరాబాద్)

**మా పక్కింట్లో వుండే ఆయన బలవంతంగా నా మీద పడుకుని రాపిడి చేసి ఆనందం పొందుతాడు. నేను వాళ్లింటికి పోవడం మానేశాను. నాకు మూత్రంలో మంట, మల విసర్జన దగ్గర మంట. రకరకాల టెస్ట్ చేయించారు. డాక్టర్లు హెచ్ఐవి కూడా చేశారు. ఏమీ లేదు అన్నారు. అన్ని రకాల మందులు వాడారు. ఏమీ లాభం లేదు. నా అంగం మీద చిన్న కురుపులు వచ్చాయి. ఒక సర్జన్ ఆపరేషన్ చేశాడు. కురుపులు తగ్గాయి కానీ మంట తగ్గడం లేదు. దయచేసి దారి చూపండి.**

★ మీరు ఎలాగూ హైదరాబాద్‌లోనే వున్నారు కాబట్టి మీరు ఉస్మానియా ఆసుపత్రిలోగాని గాంధీ ఆసుపత్రిలోగానీ ఎస్.టి.డి విభాగంలో సంప్రదిస్తే మిమ్మల్ని పరీక్షించి, తగు కౌన్సిలింగ్ మరియు వైద్యం చేస్తారు. ముందు మీరు ఆ భయం నుండి బయటకు రండి. తప్పకుండా మీ సమస్య తీరుతుంది. మీరు మామూలు వారు అవుతారు. ధైర్యంగా వుండండి.

*

మీ ప్రశ్నలు పంపాల్సిన అడ్రస్:
**డా.జి.వెంకట రమణ**
**వాత్స్యాయన క్లినిక్**
**బి-1, ధ్రువతార అపార్ట్‌మెంట్స్**
**సోమాజిగూడ, హైదరాబాద్-500082**
**ఫోన్:3319519**